


# ఆమె చేసిన నేరం

కోమలాదేవి

"నా పెళ్ళి నిశ్చయమైంది. అతను డాక్టర్. అందంగా ఉంటారు. నలుగు రాడ పిల్లల మధ్య ఒక్క కొడుకు. మంచి ఆస్తి పరులు .... ముహూర్తాలు లేవని ఎండలకి వాయిదా వేశారు పెళ్ళి ...... ఇవ్వాళ సాయంత్రం వారితో పిక్చర్ ప్రోగ్రాం ఉంది......"

సుమతి స్నేహితురాలికి బోలెడన్ని కబుర్లతో ఉత్తరం వ్రాసింది. కవరు అంటించకముందొకసారి అంతా చదువుకుంది. తనలో తాను నవ్వుకుంటూ అడ్రస్ వ్రాసి పోస్ట్‌కు పంపింది. పరధ్యానంగా కూచుంది. ఏవో తీయటి కలలు, మధుర తలంపు తామెకు అశాంతినే ప్రసాదించినై. వారితో ఏం మాట్లాడాలి—ఎలా సంబోధించాలి—చొరవతీసుకుని ముట్టుకుంటే తను ఏం చెయ్యాలి—అసమ్మతి తెలియచేయాలా—వద్దా—ఏమనుకుంటారో — ఎలా ముస్తాబు కావాలి — జుట్టు ముడివేసుకోవాలా ? జడ వేసుకోవాలా ? .... ఒకటేమిటి వెయ్యి ప్రశ్నలు సముద్రతరంగాల్లా తరుముకొస్తున్నాయి. సుమతి మతి చెడిపోయింది. గంటలు గడిచేకొంది ఏదో భయం !

"అతను ఐదుగంటలకంతా వస్తానన్నాడూ ఇంకా ఆ పుస్తకాన్ని వదలవేమే" తల్లి హెచ్చరించింది. ఆమెకేం తెలుసు పుస్తకం అనే తెరమాటున హృదయం దాచుకుంది—కూతురని ! ప్రొద్దుటినుంచి పట్టుమని పది పేజీలైనా తిరగవేయలేదని !

పుస్తకంగిరాటేసి లేచి ఒళ్ళువిరుచుకుంది.

ముఖం కడుక్కొని వచ్చి అద్దం ముందు నుంచుంది. బొట్టు ఎంతకు కుదిరింది కాదు! కాటుకరేఖ సన్నితంగా రాలేదు! చీర అమరికగా కట్టుకోలేక పోయింది. వాలుజడ —చిన్నపిల్లలా—ఏమిటిది ? అనుకుంటూ జడ విప్పుకుంది. ఆ నీలి కుంతలాలు వీపు నిండా పరుచుకున్నాయి. రెండు పాయలుగా తీసి మెలిపెట్టి మెడకు బాగా పైగా జుట్టు ముడివేసింది. కొంగు ఎలా కప్పుకోవాలి ? ఒక ఫోజు పెట్టి అద్దంలో చూచుకుంది.

సన్నజాజి మాలను పట్టుకొచ్చింది తల్లి. కూతురి ముడివైపు చూచి ముఖం చిట్లించింది—

"బావులేదామ్మా" అంది పిన్నులు సరి చేసుకుంటూ.

"వాలు జడేసుకుని...."

సుమతి నవ్వింది. "ఇంకా చిన్నపిల్లనా ఏమ్మా."

"కాదనుకో, పెద్దరకంగా అగుపిస్తావే."

"అలా అగుపించాలనే — ఆయనేమో పెద్ద డాక్టరు మరి. చిన్నపిల్లగా కనిపిస్తావేమో అని యీ ఆరాటం."

తల్లి ముడి చుట్టూ చుట్టబోయింది మాల. "అలా వద్దమ్మా" అని చిన్న ముక్కమాత్రం కత్తిరించుకుని ఓ ప్రక్కగా తురుముకుంది.

"అదిగో కారు" అంటూ తల్లి కూతురి జుత్తును అనవసరంగానే సవరించింది.

సుమతి కొద్దిసేపు కళ్లు మూసుకుని కూచుంది. ఆమె చైతన్యరహితంగా కూచోటము చూసి తల్లి తనలో తాను నవ్వుకుంటూ వెళ్లిపోయింది.

డాక్టరు వచ్చి కూచున్నారు. తండ్రి ఏదో మాట్లాడుతున్నారు. పని కుర్రాడు ట్రేలో కాఫీ ఫలహారం పట్టుకొచ్చాడు. అతని వెనకాతలే సుమతి వచ్చింది. ఆమె రాక గమనించి అతను ప్రక్కకు జరిగారు. సోఫాలో ప్రక్కగా కూచోకబోతే ఏమనుకుంటారో. ఏమీ పట్టనట్లు ఒక నిశ్చయాని కొచ్చింది. వెళ్లి తాపీగా కూచుంది.

కాఫీ కలుపుతూ "మీకు పంచదార?" తలెత్తకుండానే ప్రశ్నించింది.

"ఒకటిన్నర స్పూన్" అన్నాడు.

ఇద్దరికీ ఇచ్చి తా నొకటి కలుపుకుంది. మాటలు బంద్. ఏం మాట్లాడరేం ! తానేం మాట్లాడాలి.

"ఏ సినిమా కెళ్లాలని" తండ్రి ప్రశ్నకు సుమతి ఆనందించిందనే చెప్పాలి.

"ఇవ్వాళంతా ఆపరేషన్స్‌తో చాల బిజీగా ఉన్నాను. పిక్చర్‌కి వెళ్లాలని కోరికగా లేదు .... మీకు నిరాశ ...." అర్ధవంతంగా సుమతికేసి చూశాడు. ఆమె చిరుగా నవ్వింది. కళ్లెత్తటానికి సిగ్గు ... కాఫీ త్రాగుతూ మధ్యలో ఆపి నెమ్మదిగ తలాడించింది.... "లేదు .... నాకు పిక్చర్ చూడటం అంతగా అలవాటులేదు. ఎప్పుడైనా డైవర్షన్ కోసం వెళ్తుంటాను.... మీరేం బాధపడ నవసరంలేదు." ఆమె తెగించి అతని కళ్లలోకి చూచింది.

అతను ఎంతో తృప్తిగా ఆరాధనాపూర్వకంగా చూస్తున్నాడు.

"నే వస్తా మరి...." 'అమ్మాయి భద్రం' అన్నలా ఒక్కసారి కాబోయే అల్లుడికేసి చూచి ఆయన వెళ్లిపోయారు.

"మీ నాన్నగారు చాల మంచివారు సుమతీ" అని నవ్వాడతను.

సుమతి నవ్వకుండా ఉండలేకపోయింది. ఆ క్షణంనించీ ఆమెకు ఆ "భయం" పటాపంచలైంది. ఎంతో ఫ్రీగా ఫీల్ అయింది.

"మరి ఎక్కడికెళ్దాం ?"

"మీ యిష్టం."

"ఊహు .... నా యిష్టం అన్నావో— అయిందన్నమాటే— ఈ క్షణంలో నిన్ను తీసుకొని మా ఇంటి కెళ్లిపోతాను. అందుకే నీ యిష్టమంటున్నది."

చిరపరిచితుడిలా మాట్లాడుతుంటే ఆమె ముఖం సిగ్గుతో అరుణిమ దాల్చింది. అతి కష్టంతో అతని దృష్టి బంధాన్ని త్రెంపుకుని తలొంచుకుంది.

"అలా అయితే ఇంటివెనుక ద్రాక్షతోట ఉంది. అక్కడి కెళ్దాము. లేదా చెరువు గట్టుకేసి వెళ్దాం."

ఇద్దరు లేచారు. సుమతి ఒక్క క్షణం లోపలికెళ్లి వచ్చింది. చేతిలో చిన్న టిఫిన్ బాస్కెట్.

ఆమె సమీపానికి రాగానే ఆమె చేతిలోంచి బుట్ట నందుకున్నాడు ఇద్దరూ కార్లో కూచున్నారు.

ఊరు పొలిమేరలు దాటింది కార్.

"సుమతీ."

"ఊ"

"ఏ మాలోచిస్తున్నావు ?"

"మీరే మాలోచిస్తున్నారో—దానికి డిటో."

అతని ముఖం ప్రఫుల్లమైంది. రోడ్‌మీద జనసంచారం లేదు. ఒక్క క్షణం ఆమె పైకి దృష్టి మరల్చాడు. ఆమె సిగ్గుతో అతనివైపు చూచింది. "నువ్వు చాల అందంగా ఉన్నావీ సమయంలో." అతను తల త్రిప్పి రోడ్‌మీద చూచాడు.

"అంటే నిన్న బాగోలేనని కదా" ఆమె నవ్వింది.

"డిప్లొమాటిక్ సర్వీస్‌లో ఉండవలసిన దానివి" కనుబొమ లెగురవేశాడు.

కార్ చెరువు సమీపించింది. అతను ముందుగా దిగి వెనుకవైపు పెట్టిన టిఫిన్ బాస్కెట్ అందుకున్నాడు.

ఇద్దరు ప్రక్క ప్రక్కగా నడుస్తూ చెరువుగట్టు సమీపించారు. మెట్లు లేవు. చాల ఏటవాలుగా ఉంది గట్టు.

అతను కుడిచెయ్యి చాపాడు. ఆమె మామూలుగానే తన ఎడమచెయ్యి అందించింది. కుడిచేత్తో జోళ్లు, కుచ్చిళ్లు కలిపి పట్టుకుంది. ఇద్దరు ఎలాగో పైకి జేరారు. చెరువులో నీళ్లంతగా లేవు.

పైకి చేరగానే ఆమె జోళ్లు తొడుక్కుంది. చేతిని వదిలించుకోవాలని మెల్లగా లాక్కుంది. కాని అతను గట్టిగా పట్టుకున్నాడు. గోముగా అతడివైపు చటుక్కున చూచింది.

"ఇలా పట్టుకుంటే అభ్యంతరమా."

సుమతి మాట్లాడలేదు. కొంతదూరం మౌనంగా ఇద్దరు నడిచారు.


"ఇక్కడ కూచుందామా" అడిగాడు. ఆమె తలూపింది.


నేలొక తువాలు పరచుకుని కూచున్నారు.

"సుమతీ--నీ చెయ్యి పట్టుకున్నప్పుడు తెలిసింది నాకు. ఇంకా నెర్వస్‌గా ఫీలౌతున్నావు- అవునా."

"అవును. కొన్నాళ్లకుగాని పోదు." ....

ఆ మూడు నెలలు వా రిద్దరు ఎడబాటు సహించలేని ప్రేమికులై పోయారు. రెండు మూడు సార్లు కాబోయే అత్తారింటి కెళ్లింది కూడ. తల్లి, చెల్లెండ్రు అక్క ఆమె నెంతో ఆదరాభిమానాలతో పలుకరించేవారు. తనెంత పుణ్యం చేసుకుందో— ఇంతటి పెద్దింటి కోడలు కాబోతోంది ! ఆమె కనని కలలేదు, ఊహించని ఊహా









# ఆమె చేసిన నేరం

[illegible] గోడ కోట [illegible] కరణంతో, నగిషీలతో, చిత్ర విచిత్ర మైన నాపరాలతో అత్యంత సుందరమైన భవనంగా నిర్మించుకుంటోంది.

ఆమె కలలు ఫలించబోతున్నాయి. [illegible] పెకలించివేసింది.

డాక్టర్ కార్ యాక్సిడెంట్‌లో మరణించారు.

[illegible] ఉన్నప్పుడు.

సుమతికి మతి చలించిపోయింది. [illegible] మాయమైపోయింది. తర్వాత ఆమె గట్టిగా అరుస్తూ ఏడ్వ మొదలెట్టింది. ఆమెను ఎవ్వరూ ఓదార్చలేకపోయారు. అత్త, మామ ఇద్దరూ హాస్పిటల్‌కు వెళ్లిపోయారు. "నన్ను తీసుకొని వెళ్లండి—నేనూ వస్తాను" వాళ్ళను తోసుకుపోతూ ఆమె [illegible]

తలంటే పోసుకుంది కాబోలు వెంట్రుకలు విరబోసుకుని ఉంది.. పనిమనిషి మారెమ్మ వెంట్రుకలు ముడివేయబోయింది —విసురుగా తోసింది సుమతి.

"అతను పోయారు—నన్ను విడిచి వెళ్ళిపోయారు. నా డాక్టర్ నన్ను ఒంటరి దాన్ని చేసి వెళ్ళిపోయారు...."

"ఎక్కడికీ పోలేదు తల్లీ ...." మారెమ్మ అర్థం చెప్పబోయింది.

"ముయ్ నోరు .... నన్ను ఆడిస్తున్నారు" సుమతి ఏకధారగా కన్నీరు కారుస్తోంది. అక్కడ ప్రోగైన నలుగురైదుగురు స్నేహితులు ఇరుగు పొరుగువారు ఎన్నో విధాలుగ ఓదార్చుతున్నారు.

సుమతికి మతి లేదు. ఆమె దుఃఖం అలాంటిది.

నగలన్నీ తీసి విసిరి పెట్టింది. వేలి కున్న ఉంగరాన్ని తీస్తూ వెక్కిళ్ళు పెట్టి ఏడ్చింది. అది స్వయంగా అతను తొడిగిన

ఉంగరం. రోసిల్లో పెట్టుకుని లోప లేదుకొన్నా నిలుపోస్తుంది. నవ్వ్ ఆమెను కూడి చెప్పి కుర్చీనా పిలాడు. ఆమె అది గమనించలేదు.

ఆమె చేతుల్ని ముట్టుకున్నా పోవటం ఉన్నారే కాని ఆమె బాధను, ప్రేమను ఎవ్వరూ అర్థంచేసుకోలేదు.

"మూరమ్మా—ఒక్కసారి నాదిని కాస్త చూస్తూ—నీ నిదానం పెట్టుకుంటూ" దీనాతి దీనంగా ప్రార్థిస్తుంది సుమతి.

"అలాగే తల్లీ—అలాగే—ఒక పిల్లని పెంచుతున్నది కాదా ...." అని ఉద్యుక్తమై అంటోంది మూరమ్మ.

"అదృష్టవంతురాలు—అంతా అయ్యాక ఇంత అశుభం జరిగేటప్పుడు పిల్లనిచ్చిం దాట ? అంతా భగవంతుని దయ్యని చూస్తూ— చిన్న మనసుగానే ఈ పెళ్లి చేయకపోవటం నిజంగా మంచిదే అంటుంది... ....ఆ .... ఇలా పెళ్లను పోతే ఉంటే నిప్పం విడిగా తిరగనివ్వటం మంచిదికాదమ్మా..... ఏం తప్పు—అటు—కాలోచితం భార్యాభర్తలు —కొన్ని నెలల్లో పెళ్లి కాలోచితం చేసు కున్నారే గాని ఇంత అనర్థం జరుగుతుం దనుకున్నారా ఏం.... ఆ పిల్ల ముఖం చూడరాదు. ప్రయాణ మొగుడు పోయిన పిల్లలా కోరాలు చిస్తుంది—ఆ వేషం చూడండి. ఏదేనా ఇక అక్కరాదమ్మా —సుమతిని లోపలికి తీసుకెళ్లి, మారమ్మా, ఇలా నట్టింట్లో పిలవడం మంచికాదు....." అమ్మలక్కలు వివిధ విధాలుగా, వారి నీతి వృత్తాలనుబట్టి వ్యాఖ్యానిస్తున్నారు. సుమతి కివేం పట్టలేదు.

ఇలా చీకటి వచ్చాక తల్లి దండ్రి రావటంతో సుమతి దుఃఖం కట్టలు త్రెంచుకుంది.

ఆ రాత్రి ఎవ్వరికీ నిద్ర లేదు!

దినాలు దొర్లిపోతున్నాయి. ప్రాణము భారం ఆవేదన తగ్గుతున్నాయి. సుమతికి "సత్యం" గోచరిస్తోంది. నిజంగా తను చాల అదృష్టవంతురాలు. లేకపోతే తన జీవితం ఆ సంఘటనతో నాశనమయ్యేది. ఆతణ్ణి ప్రియ బంధువుగా, స్నేహితునిగా మాత్రం పోగొట్టుకుని బాధపడోంది. అంతేగాని జీవిత సహభాగిగా, ఒక భర్తగా, కాదు. ఇది ఒకందుకు మంచి కోసమేమో. ఈ సమస్యని నిదానంగా ఆలోచిస్తే తెలుసుకొని గర్వ ఈ అద్భుతమైన ప్రేమలో గుర్తించింది.

కాలం ఆమె బాధను మరుపింపజేస్తోంది.

తల్లి తండ్రులు తొందరపడ్డారు. ఒక్కటే మనసులేదు. పిల్లకు అంతా బీ ఎ పాసై—టి. వి. కన్నా—ఉద్యోగం ఉన్నా ఉన్నా అల్లుడు దొరక్కపోవటంతో అత్యధ్భుతం లేదు. లోకం నోరు మూయిస్తారా!

"పెళ్ళి కాకముందే చాల తెలివిగా ఉంటారు. పిల్లల మాదిరి వాళ్ళిష్టపడి. ఎప్పుడూ వాళ్ళు తిరుగుతుంటారు. అలా ఉంటే పెళ్లి కొన్నాళ్ళకి తప్పదు. (కొన్ని సార్లు అనిపించగా మార్చింది లోకం)— ఏం కాలమో! పెళ్ళి చేసుకున్న మర్నా డులంతో పిల్లలు పోయారు. ఏ పెళ్లినా పుట్టిందో!—ఆపిల్లని పరీక్షగా చూస్తే ఏదో అశుభం జరిగిపోయి తరిమించిందేమో! ....అవ్వ—ఆ పిల్లాడు చూసే ఎంతలా ఏడ్చిందో తెలుసా! .... భార్యా—భర్తల్లా తిరిగారనుకో. ఎంత సంబంధం లేకపోతే అంతగా బాధ వస్తుంది—అట ...."

తప్పిన సంబంధాల విషయంలో ఈ మాటలు పూర్తిగా మోగేవి. ఉత్తరాలు రాస్తూనే—గడప దాటేందే చాలు గుసగుసగా పూరుకునేవారు.

సుమతి పెళ్లి పెద్ద సమస్య అయి కూర్చుంది.


ఎవరైనా తెగించి పిల్లను చూడటానికి వచ్చారా—వెంటా తమతో పెళ్లికొడు కాడు. లోకం ఏమంటుందోనని భయం— "ఈ పిల్లనా చేసుకున్నావ్" అనిగా అనేసే స్తేమోనని భయం.


అమ్మాయిల్లో ఇల్లరికంలేదు. తెగించి వివాహం చేసుకోరు. పెరికివసం "నువ్వు ప్రేమించడగాకా—నాది స్నేహం— నిన్ను పెంచుకుని పోతుంది ? అనారోగ్యం అన్ని సారెకనోనే ? అందుచ్చేతో అవివలో పెళ్లి చూస్తుందేమో—ఆమె దృష్టిలో ఏం తప్పు లేదే ఈ పరిస్థితి మది దిగజారి పోయా ? ...." అనిపించగా అక్కోయిం గర్వ మిది....

కొందరు పెళ్ళిలు పిరికివాళ్ళకు వాళ్ళ విశ్వసించలేదు. ఈ సంఘాలు చూసుకోనం కాదుగా మరి!

"వాళ్ళలా తిరగటం తప్పులేదు. నిజాం స్వార్థ ప్రేమ నో నాట్యలో ఉన్నంత వరకు తప్పులేదు. ఇద్దరు చదువుకున్న వారు. సంఘపు కట్టుబాట్ల నెదిరించ దల్చినవారైతే ఎప్పుడో—ముహూర్తాల జోలికి పోకుండా పెళ్లి చేసుకునేవారు .... ఆ భయం అక్కర్లేదు.... హాయిగా పెళ్లి చేసుకోవచ్చు...."

సంఘ సంస్కర్తలు పెళ్లి పటవలు లాడించారు. కులగోత్రాలు ముడివేసి కలుసు గానే అన్నారు "అమ్మాయి కాస్త అబ్బా యితో తిరిగిందని ఇప్పి ఆలోచనలు, ఇప్పి సంతానాలు—ఇలాంటివాళు నిదానా వివాహం, సతీత వివాహం, చేసికొన్న కష్ట









## ఆమె చేసిన నేరం

ఉంది. అంత చిన్న విషయాని కింత హంగామా చేసే వీరి దగ్గర ఈ సంస్కారణలను శంఖం వూది చెప్పినా వినిపించుకోరు దేశం బాగు పడ్డట్టే. అయినా పేవ కాయంత ప్రేమ పిచ్చి లేనివాడు—ఎవరైనా ఉన్నారా—ఈ యుగంలో కూడ ఇంత అణగారిపోయిన మనస్తత్వమా !"

తండ్రిచాటు తల్లిచాటు వరుళ్ళు వేరొకవిధంగా జవాబులిచ్చి తప్పుకున్నారు.

"మాదేం లేదు. పెద్ద లొప్పుకుంటే మాకే మభ్యంతరంలేదు. ఈ పెద్దవాళ్ళు అందరిలోనూ అదాళ్ళు విన్నే వంకలు పెడ్తారు .. ఆపిల్లను చేసుకుంటే కొడుకులకే ఆపద వాటిల్లుతుందో—అని జాగ్రత్త పడటంలో తప్పేముంది ?"

సుమతి హృదయం మోడువారిన వృక్షంలా ఉంది.

ఓ సుముహూర్తాన అది చిగిరించింది.

డాక్టరు సంబంధానికి మించిన సంబంధము వచ్చింది. అతను అక్కాధికారి బిడ్డడు. తలిదండ్రులకు—ఇద్దరు అక్కలకు, ఇద్దరు అన్నయ్యలకు ముద్దుబిడ్డడు. ఢిల్లీలో యు. కె. ఎంబసీలో పెద్ద పని. పదిహేను వందల జీతం—నిమిషాలమీద పెళ్ళి నిశ్చయమైంది.

అన్న అంతా చాల సంతోషించారు. వరుని చూచి సుమతి సంతృప్తి చెందింది. ఇంటిల్లిపాది ఆనందించిన క్షణం అది.

పెళ్ళి అత్యంత వైభవంగా జరిగింది.

చెదిరిపోయిన సంబంధాల తాలూకు వరుళ్ళు మాత్రం విచారించకుండా ఉండలేకపోయారు. ధైర్యం చాలనందుకు తమ్మును తాము నిందించుకున్నారు.

"అంత పెద్ద కుటుంబం ఎలా చేసుకున్నారు—అంత ధైర్యం ఎక్కడినించి వచ్చింది ?... ఆ బోల్డు కట్నం ఇచ్చుంటారు....లోగుట్టు పెరుమాళ్ళ కెరుక ...."

వె. సం. తాలూకు స్త్రీలు లోలోపలే ఈర్ష్యతో కుమిలిపోయారు.

సుమతికి సంబంధాలు కుదరకుండా ఉండి ఉంటే వా రానందించేవారేమో—

సుమతికి తాను చేసిన నేరమేమో విప్పటికీ అర్థంకాలేదు. ●